# అనుభవం

కుమారి వి. బి. సరస్వతి

'మాష్టారూ!' ఏదో వ్రాసుకుంటున్న లెక్చెరరు గోపాలరావు తలెత్తాడు. సైన్సు స్టూడెంటు వేణు గుమ్మంవద్ద నిల్చుని ఉన్నాడు. 'రావోయ్ వేణు రా' చిరునవ్వుతో ఆహ్వానించారు వేణుని. 'మీ ఎగ్జామ్స్ ఎల్లుండినుంచే కదూ?' 'అవునండి' 'అరె! నిల్చునే ఉన్నావే కూర్చో' వేణు కుర్చీ చివరగా కూర్చున్నాడు వినయంగా. 'అన్నీ చదివేశావా?' 'చదివానండి మరి' 'చెప్పవోయ్, అంత మొహమాటం దేనికి?' 'ఈ లెసన్ అర్థంకావటం లేదు.' 'ఇంతవరకు అడక్కుండా ఏం చేస్తున్నావోయ్?' 'మీకు ఇబ్బంది...' 'ఛ నేను లెక్చెరర్ని. స్టూడెంట్స్ డౌట్స్ తీర్చకుండా.' "మీరు పగలల్లా కాలేజిలో గొంతు నొప్పి పెట్టేవరకూ, గుండె లవిసి పోయేలా అరుస్తారు అంతకష్టపడి. ఇంటికిరాగానే చెప్పిన పాఠాలు మళ్లా చెప్పాలంటే." "ఇప్పుడు హాలీడేస్ గదా? ఫరవాలేదు' అని ఆయన ఆ లెసన్ ఎక్స్‌ప్లైన్ చేశారు "వేణు నువ్వొక్కడివి కనిపించావోయ్ మాష్టర్ల పాట్లను తెలుసుకున్న వాడివి నీది మంచి మనసు మెత్తని హృదయం, వేణు గబుక్కున తలెత్తాడు అతడి కళ్ళు నీటితో నిండిఉన్నాయి. 'నేను కఠినుణ్ణి మాష్టారు. నా మనస్సు నా హృదయం ఒక పెద్ద బండరాయి' 'ఆదేటోయ్ అలాఅంటావ్?' వేణు ఏమీ మాట్లాడకుండా ఆయనకి నమస్కరించి వెళ్ళిపోయాడు.

'వేణు! నువ్వేదో బాధపడుతున్నావు నీ తండ్రిగా నన్ను భావించి నీ బాధేమిటో చెప్పు, నివారణకై నా శాయశక్తులా ప్రయత్నిస్తాను" వేణుని ఆ మాటలు కట్టేశాయి. గబుక్కున కూర్చున్నాడు.

'మాష్టారూ! నేను ఎస్. ఎస్. ఎల్. సి. చదివేటప్పుడు నాకు ప్రైవేటు మాష్టారుండేవారు. ఆయన బీద వారు. ఒక కొడుకు, కూతురు ఆయన ఆస్థి.

మూడు ప్రైవేట్లే ఆ సంసారాన్ని రక్షిస్తున్నాయి. కూతుర్ని కెలాగో పెళ్ళిచేశారు. ఆమె గర్భవతియై పురిటికి ఇంటికి వచ్చింది. ఆరో నెల వచ్చిన కొన్ని రోజులకి ఆమెకి నొప్పులు మొదలు పెట్టాయి కొడుకు పక్క ఊరిలో పని చేస్తున్నాడుట. అల్లుడు పురిటి టైముకిగాని రాడుట ఇంక ఎవ్వరూ లేనందున ఆయనే కూతుర్ని హాస్పిటల్లో జాయిన్ చేయటానికి వెళ్తున్నారుట. అందుకని ఆ రోజుకి శెలవు అడిగారు. పరీక్షలు దగ్గరకు వచ్చేస్తున్నాయి. నాకేమో ఒక వైపు పరీక్షలభయం, వేరొకవైపు మాష్టారు రాలేదన్న కోపం, ధనవంతుని ఏకైక పుత్రుణ్ణి డబ్బున్నదన్న గర్వాంధుణ్ణి జీవితంలో కష్టసుఖాలు తెలియని వయసు. అప్పుడు నేనేం చేశానో నాకే తెలియలేదు. మాష్టారు పాఠాలు సరిగా చెప్పటం లేదని నాన్నగారితో చెప్పాను. నాన్న ఉగ్రులై పోయారు. కారు పంపించి మాష్టార్ని పిలిపించారు.

"బాబూ! నా భార్యఉంటే ఇలా కష్టపడాల్సిన అవసరం ఉండేది కాదు. అది నన్ను వదిలి దైవసాన్నిధ్యాన్ని పొందింది అల్లుడు

అబ్బాయి ఊళ్ళో లేరు, దీనికేమో ఆరో నెలకే నెప్పులు వస్తుంటే నాకేమో భయంగా ఉంది. ఇంక ఆయన గొంతు పూడుకు పోయింది. "ఇంత చిన్న చిన్న విషయాలకే బాధపడి ప్రైవేటు మానేసే వాడివైతే మా అబ్బాయికి ప్రైవేటు చెప్పక్కరలేదు, వెళ్ళిరండి' అని నాన్నగారు పైకి వెళ్ళిపోయారు.

ఆ మర్నాడు మాష్టారుకి మనవడు పుట్టిపోయాడుట. ఆ తరువాత సంవత్సరం అమ్మ గర్భవతి అయింది. పెద్దతనం మూలాన అమ్మ నీరసించింది. ఒక రోజు నేను కాలేజి నుంచి రాగానే అమ్మ అప్పుడే పుట్టిన చెల్లాయి ఈలోకం విడిచి పోవడం జరిగింది. నాకు ఆలోచించే శక్తి అప్పుడప్పుడే వస్తోంది. సడెన్‌గా మాష్టారు గుర్తుకు వచ్చారు క్రిందటి సంవత్సరం మాష్టార్ని కష్ట పెట్టినందుకు ఫలితమా ఇది ? భగవాన్ ! ఒకరు చేసిన తప్పుకి శిక్ష వేరొకరు అనుభవించడమా ! నాన్న, అమ్మ లేనిదే ఉండగలరా ? నేను మాత్రం అమ్మ లేనిదే ఉండగలనా ?

నాలోనే నే కుమిలిపోతూ మాష్టారి ఇంటికి పరుగెత్తాను. ఆయన, పక్క ఊళ్ళో కొడుక్కి అక్కడే ఉద్యోగం కాబట్టి వెళ్ళారని తెలిసింది. అక్కడికి వెళ్ళాను. మాష్టారుపోయి నెల అయిందని తెలిసింది. చనిపోయేటప్పుడు నా ఆశీర్వచనాలు ఎప్పుడూ వేణుకై ఉంటాయని చెప్పమన్నారట. నాకింక ఆ ఊళ్లో, ఆ చుట్టుప్రక్కల ఉండ బుద్ధి కాలేదు. పరీక్షలయిపోగానే నాన్న పర్మిషన్ తీసుకొని వైజాగ్ వచ్చేశాను. అందుకే మాష్టారు ఏ మాష్టారినైనా ఏదన్నా అడుగాలన్నా, ప్రైవేటు పెట్టించుకోవలన్నా అప్పటినుంచి భయం ఇప్పుడు తెలిసిందా మాష్టారు నేనెంత చెడ్డవాణ్ణో" వేణు కన్నీళ్ళు తుడుచుకుంటూ మాష్టారి వంక చూశాడు. గోపాలరావు, వేణు కళ్ళల్లోకి కాసేపు చూసి "పశ్చాత్తాపం ఎంతటి పాపాన్నైనా కడిగివేస్తుందోయ్. దీని మనస్సిప్పుడు నిర్మలమైనది" అన్నారు నెమ్మదిగా వారిద్దరూ ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసుకుంటూ ఉండిపోయారు ఏదో హాయి వారి హృదయాల్ని ఆక్రమిస్తుంది. చిన్నప్పుడు తెలియని వయస్సులో చేసిన తప్పుకు ఇప్పుడెంతో మంచి మనసును పొందాడు వేణు! అనుభవం ఎంత గొప్పది.

—o—

( 4 వ పేజీ తరువాయి )

నాకూ, మీకూ, మీకూ కూడా భారంగానే వుంటుంది, నేను బట్టలను ఎంత తెల్లగా ఉతికినా మీరు వాటిని ఇట్టే మల్లగా చేస్తూ ఉంటాడు."

నీతి : స్నేహితులనూ, జీవితభాగస్వామును ఎన్నుకోవడంలో మానవిచక్షను, వివేకాన్ని ఉపయోగించాలి

పాము — దాని పిల్లా

ఒకసారి ఒకపాము దాని పిల్లను చూసి యిలా అంది:

"నీవు వంకరటింకరగా కాకుండా తిన్నగా ప్రాకాలి"

దానికి ఆ పాము పిల్లా యిలా జవాబు చెప్పింది

"అమ్మా ! తిన్నగా ప్రాకడం ఎలాగో నువ్వు నాకు చూపిస్తే నేనూ అలాగే జేస్తాను".

నీతి : చెప్పడంకంటే చేసి చూపడం ఉత్తమం.

సంకర మొక్క జొన్న

( 20 వ పేజీ తరువాయి )

విత్తనాలు మొలకెత్తిన 10 – 15 రోజుల తర్వాత ఎకరా పైరుమీద 4 కిలోల చొప్పున 5 శాతం బిహెచ్ సి పొడి చల్లండి.

(2) విత్తనాలు మొలకెత్తిన మూడవ లేక నాల్గవ వారంలో 20 గ్యాలన్ల నీటిలో 240 సి.సి ల 20 శాతం ఎండ్రిన్ లేదా బిహెచ్‌సి ఎమల్షన్ కలిపి చల్లితే కాండం తొలిచే పురుగు చెడదవుండదు.

(3) కాండం తొలిచే పురుగు నివారణకై విత్తనాలు మొలకెత్తిన ఆరు వారాల తర్వాత 40 గ్యాలన్ల నీటిలో 720 సి.సి ల 20 శాతం ఎండ్రిన్ లేక బిహెచ్‌సి ఎమల్షన్ కలిపి చల్లండి.

(4) రెండు వారాల తర్వాత 60 గ్యాలన్ల నీటిలో 1440 సి.సి.ల 20 శాతం ఎండ్రిన్ కలిపి చల్లితే కాండం తొలిచే పురుగునుండి మీ పైరుకు రక్షణ కలుగుతుంది.

(5) బరిణె పురుగుల నరికట్టడానికై పైరు పూతకు రాగానే ఎకరాకు 9 కిలోల చొప్పున 5 శాతం మెలాథియాన్ పొడి చల్లండి

పై పద్ధతులలో ఏ మయిన మార్పులు అవసర మౌతాయేమో, మీ గ్రామ సేవక్‌ను గాని సాధనిక వ్యవసాయాధికారిని గాని సంప్రతించి ఆవిధంగా సాగుచేయండి. అత్యధికమైన మొక్క జొన్న దిగుబడులను సాధించండి.

[ ఎఫ్ ఐ. యు ]